కొమరూప కాం డవుల్లో విచిత్ర
వటి అని ఒక మ ్తర మూలిక
ఉందని, అది ఆక ని అదుపుచేసి
పైగా శక్తినిస్తుంద పురాణాల్లో
ఉంది. అలాంటి వ ాలిక నిజంగా.
ఉంటే స్థూలకాయ నికీ, మధుమే
హానికీ అద్భుత ఔ ధాలు కనిపెట్టి
కోట్లు ఆర్జించవచ్చు రూట్స్ అనే
జర్మనీ సంస్థ ఆశ.

కామరూప దేశం ంటే
ప్రస్తుత అస్సాం ప్రా తం.
అందుకని రూట్స్ సంస్థ
తమ కంపెనీలోని ద్దరు
భారతీయ శాస్త్ర జ్ఞుల్ని
హెలికాప్టర్‌లో అక డికి
పంపింది. తక్కువ ఎత్తు
లో ఎగురుతున్న హెలి కాప్టర్
లోంచి కిందకు చ గాస్తు
న్నారు అనూష, అమ ర్‌లు.
అంబరాన్ని చుంబించ లన్న
సంబరంతో పరుగులు తీస్తు
న్నట్టు కనిపిస్తున్న వృక్షా
గ్రాలు, బొమ్మరిల్లుల కని
పిస్తున్న గిరిజన గ్రామ ాలు,
గీతల్లాగ నదులూ...

అంతలో హెలికాప్టర్‌లో ఏదో
శబ్దం. పైలట్ కంగారుగా ఏవేవో
బటన్స్ నొక్కుతున్నాడు. కుదు
పులు ఎక్కువ అవడంతో హెలికా
ప్టర్ అదుపులో లేదని గ్ర ంచిన
అమర్ తాడు నిచ్చెన కిందకు జారవి
డిచి చేతికందిన బ్యాగ్‌లు ాడావు
డిగా భుజానికి తగిలిం కొని
ముందుగా అనూషను దిగమ న్నాడు.

తాడు నిచ్చెన మీదుగా ఏగడం
ఆమెకు సాధ్యం కాలేదు. ఆమె
నడుం చుట్టూ ఒక చేతితో గించి
పట్టుకొని దిగడం అతనికీ సాధ్యం

క లేదు. ఆలోచించడానికి టైమ్ లేదు.
చ ుక్కుని ఆమె రెండు చేతులతోనూ
ఓ గికౌగిలిలో అతనికి అతుక్కుపో
ంది. తన రెండు చేతులూ ఫ్రీ అవ
డంతో అతడు గబగబా పది మెట్లు దిగి
ఆ మెతోబాటు కిందకు దూకేశాడు.

హెలికాప్టర్ ఒక వృక్షాగ్రాన్ని
ఢీకొని, పైకి లేచి, కొంత దూరం
లోని కొండకోనను ఢీకొట్టి
అటువైపు లోయలో కూలి
పడిపోయింది. ఆకాశంలోకి
లేచిన ఎర్రని, నల్లని మంటల,
పొగల గోళం చూసి ఆ యిద్దరి
ఒళ్ళూ జలదరించాయి.

# A

# అడల్ట్స్ ఓన్లీ కథ!

కౌగిలి విడచి ఆమె కాస్త జరిగాక
పరిసరాలు పరిశీలించాడు అమర్.

ఎదురుగా కొలను. దానిలో
చుట్టూ నీళ్ళు కనిపిస్తున్నా, మధ్యలో
కలువపూలు ఆకులూ దట్టంగా గజిబి
జిగా అల్లుకుపోయి వున్నాయి. కొలనుకు
కొద్దిదూరంలో ఒక శిథిలాలయం.
చుట్టూ నింగిని తాకే దేవదారు
వృక్షాలు, గజిబిజిగా అల్లుకున్న
లతలూ- ఏసీకంటే చల్లగా
హాయిగా వుంది వాతావరణం.
టైమ్ ఒంటిగంట దాటింది.
భవిష్యత్తు గురించి దిగులు
ప్రారంభం అయింది వాళ్ళలో. తమ



హెలికాప్టర్ ధ్వంసం అయిందన్న విషయం గ్రహించి గాలింపుకోసం మరో హెలికాప్టర్ పంపడానికి రెండు మూడు రోజులు పట్టవచ్చు. పులీ పుట్రా బారిన పడకుండా అంతవరకూ ప్రాణాలు నిలుపుకోవాలి. ఆలోచిస్తూ ఇద్దరూ శిధిలాలయం వైపు నడిచారు.

గోడమీది రాతల్ని చూస్తే అది కామాలయం అని గ్రహించారు. ముఖాలు ఛిద్రమైన రతీమన్మధుల విగ్రహాలున్నాయి. కామరూప దేశంలో కాముని ఆలయాలుండటం సహజమే. ముఖాలు లేకపోయినా విగ్రహాల్లో జీవకళ ఉట్టిపడుతోంది. కండలు తిరిగిన శరీర సౌష్టవంతో ముగ్ధమోహనంగా మన్మథుడు. పూర్ణకుంభ కుచద్వయం, నాజూకు పొట్టలో లోతునాభితో విగ్రమనోహరంగా రతీదేవి..

ముఖంలేని ఆ మన్మధునికి అమర్ ముఖం ఊహించుకుంది అనూష. సరిగా అప్పుడే రతీదేవికి ఆమె ముఖాన్ని ఊహించుకున్నాడు అమర్. కొత్తగా వచ్చిన ముఖాలతో రతీమన్మధులు వారి మనోనేత్రాల ముందు కాసేపు నర్తించినట్టు అనిపించి ఇద్దరూ చిన్నగా నవ్వుకున్నారు.

స్తంభానికి చేరబడి కూర్చుంటూ ''ఎందుకా నవ్వు?'' మృదువుగా అడిగిందామె.

''మొదట మీరు చెప్పండి'' అంటూ తనూ మరో స్తంభాన్ని అనుకుని కూర్చున్నాడు.

ఎందుకు నవ్వు వచ్చిందో ఎవరూ చెప్పలేదు.

ఇద్దరి మనసులలోనూ బయటకు కనిపించని దిగులు. అసలు ఇంటికి వెళ్ళగలమా? ఎప్పుడు? ఎలా? తిండికేమయినా దొరుకుతాయా?.. అన్నీ సమస్యలే.

బ్యాగ్‌లు అక్కడ పడేసి కొలను వద్ద కొచ్చారు.

టైమ్.. రెండు.

ఆకలి దంచేస్తోంది.

చటుక్కున కొలనులోకి దూకి రెండు కలువ ఆకులు, పది పదిహేను కలువపూలు తెచ్చి తడిబట్టలతోనే కొలను గట్టు మీద కూర్చున్నాడు అమర్.

వాళ్ళు ధరించినవి తప్ప మార్చుకోవడానికి బట్టలు లేవు. అన్నీ సూటుకేసులతో సహా హెలికాప్టర్ మంటల్లో కాలిపోయి ఉంటాయి.

''ఆ పూలు ఎందుకు?'' అడిగింది అనూష.

మరచెంబు సైజులో పెద్దవిగా వున్న ఆ పూలలో ఒకటి తీసి రేకులు తుంచేశాడు అమర్. ఆ రేకుల మధ్య గరాటు ఆకారంలో ఒక కాయ ఉంది. దాన్ని చిదిమితే గింజలు వచ్చాయి.

''గిరిజన గ్రామ సంతల్లో కలువ గింజలు, తామర తూళ్ళు, లేలేత వెదురుమొవ్వు అమ్ముతారు. అవి వాళ్ళ ఆహారం. ప్రస్తుతం మనకీ గింజలే.. లంచ్'' అంటూ ఒక గింజ ఒలిచి ఆమెకిచ్చాడు. తియ్యగా మృదువుగా చాలా బాగుంది.

ఆ కాయలన్నీ చిదిమితే వంద వరకూ గింజలొచ్చాయి. ఒలుచుకొని-సంతృప్తిగా లంచ్ ముగించారు. ఈలోగా అమర్ ఒంటిమీద తడి బట్టలు ఆరిపోయాయి.

అరగంట క్రితం అందంగా కళకళలాడిన కలువ పూలు ఇప్పుడు రేకులు చింపబడి, కాయలు చిదమబడి గుట్టగా కొలను గట్టున పడివున్నాయి. ఆ గుట్టను చూడగానే- తమ ఆకలి తీర్చుకోడానికి అందాన్ని హత్య చేసినట్టు బాధగా మూలిగాయి వాళ్ళ హృదయాలు.

''రాత్రి డిన్నర్‌కు కలువగింజలు వద్దులెండి. అలా వెళ్ళి ఏవైనా దొరుకుతాయేమో చూస్తాను'' అన్నాడు అమర్ భారంగా. కాసేపు కబుర్లు అయ్యాక సంచితో బయలుదేరాడు.

గట్టున కూర్చున్న అనూష నీళ్ళలోకి కాళ్ళు జారవిడిచి తపతపలాడిస్తూ ఆలోచిస్తోంది.

వారం రోజుల్లో ఆమెకు పెళ్ళిమాపులు. ఆలోగా యింటికి వెళ్ళిపోవచ్చని యిలా వచ్చి యిక్కడ యిరుక్కుపోయింది. అసలు తను యింటికి వెళ్ళగలదా? ఏ పులికో ఫలహారం అయిపోతుందా? ఒంటరిగా నిస్సహాయంగా వున్న స్త్రీని చూస్తే ఏ మగాడైనా ఉవ్విళ్ళూరుతాడు. అమర్ తమ సంస్థలోనే పనిచేస్తున్నా పెద్దగా పరిచయం లేదు. కనిపిస్తే 'హాయ్' అనుకోవడం తప్ప ఎక్కువగా మాట్లాడుకున్నదీ లేదు. మంచివాడు లాగానే కనిపిస్తున్నా... ఏమో!

అరగంటలో తిరిగొచ్చిన అమర్ సంచి నిండా జాంకాయలు తెచ్చాడు. చీకటి పడితే పాములు సంచరిస్తాయని భయపడి ఎక్కువ దూరం వెళ్ళలేదట.

సూర్యుడు అస్తమించినా చీకటిగా లేదు. చతుర్దశి చంద్రుడు బద్ధకంగా వెలుగుతున్నాడు. ఆలయంలోకి వెళ్ళి



## రమ్య హవా

**సినిమా అంతా కన్పించే హీరోయిన్స్ కన్నా ఏవో కొన్ని సాంగ్స్‌లో నటించే సీనియర్ హీరోయిన్స్‌కి మంచి పేరొస్తున్న రోజులివి. 'సింహాద్రి' చూసిన తెలుగు ప్రేక్షకుల మదిలో ఓ ప్రశ్న మెదులుతూ ఉండొచ్చు. ఎన్టీఆర్ మనుమడు జూనియర్ ఎన్టీఆర్‌తో ఆడి పాడిన రమ్యకృష్ణ తన వయసుని పక్కన పెట్టి ఐటెం నెంబర్ సాంగ్‌తో ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించింది. తనకి చాలా జూనియర్స్ అయిన ఎన్టీఆర్, మహేష్‌బాబులతో ఆడుతూ పాడుతున్న రమ్య ఇలాగే తనకెరీర్‌ని కొనసాగిస్తుందా అంటున్నారు. స్పెషల్ సాంగ్స్‌లో రమ్య నటిస్తే ఆ చిత్రం హిట్ అవుతుందని అంతా భావిస్తున్నారు. ఇదిలా ఉండగా దర్శకుడు కృష్ణవంశీని పెళ్ళాడిన రమ్య ఇలాంటి కెరీర్‌ని ఎక్కువకాలం కొనసాగించలేకపోవచ్చంటున్నారు.**

బ్యాగ్‌లోని సబ్బు, తువ్వాళ్ళు తెచ్చాడు అమర్. ఇద్దరూ ముఖాలు కడుక్కొని కాసేపు రిలాక్స్ అయ్యారు. వెండి వెన్నెల కురుస్తుండగా ఆలయం వద్దకెళ్ళి తువ్వాళ్ళు పరుచుకొని తల కింద బ్యాగ్స్ పెట్టుకొని నడుం వాల్చి కబుర్లు మొదలుపెట్టారు జాంకాయలు తింటూ.

క్రమంగా కబుర్లు ఆగిపోయాయి. నిద్ర పట్టిందో, నిద్ర నటిస్తున్నారో!

## బిజీ ఇషా

**ఈమధ్యకాలంలో హీరోయిన్స్ సినిమాల్లో స్పెషల్ సాంగ్స్‌లో కన్పించి జనాన్ని ఉర్రూతలూగించడం ఎక్కువైపోయింది. 'కంపెనీ' చిత్రంలో స్పెషల్ సాంగ్‌తో కవ్వించిన ఇషా ఇప్పుడు వరుస ఆఫర్లతో చాలా బిజీగా ఉంది. ఆమె వరుస చూస్తుంటే ముందుముందు తాను నటించే చిత్రాల్లో ఇలాంటి ఐటెం నెంబర్ సాంగ్స్‌లో నటిస్తుందేమో అంటున్నారు. అన్నట్టు విదేశాల్లోవ జరిగే స్పెషల్ ఫంక్షన్స్, లైవ్ షోలలో కూడా ఇషా విరివిగా పాల్గొంటోంది. రాంగోపాల్‌వర్మని తన గాడ్‌ఫాదర్‌గా చెప్పుకునే ఇషా ఆయన కొత్తచిత్రం 'డర్నా మనా హై'లో కూడా నటిస్తోంది.**

అలా ఎంతసేపు గడిచిందో.

హఠాత్తుగా కళ్ళుతెరిచి-నిద్రిస్తున్న ఆమె వైపు చూశాడు అమర్. పండు వెన్నెల పరుచుకొని ఉంది. చల్లగాలి చుట్టుకొని ఉంది. అమృతం తాగిన వెన్నెల బొమ్మలాగ ఉందామె. ఆమె కలలు ఇతరులకు కనిపించకుండా కనురెప్పలు మూసి ఉన్నాయి. అమృతం నింపుకున్న నిండు అధరాలు సన సన్నగా కంపిస్తున్నాయి. ఆమె జీన్స్, టీషర్ట్ ధరించి వుంది. ఆ షర్ట్‌కి పై గుండీ పెట్టుకోలేదేమో, ఎద ఎత్తులు తొంగి చూస్తున్నాయి.

చటుక్కున లేచాడు. ఆమెను సమీపించాడు. అప్పుడు తెలిసింది ఆమె చలికి ఒణికిపోతున్నదని. శీతాకాలంలో కూడా షర్ట్, దుప్పటి లేకుండా నిద్రించడం అతనికి అలవాటే. తన షర్ట్ విప్పి ఆమెకు కప్పి యథాస్థానానికొచ్చి నడుం వాల్చాడు.

అయితే ఆమె నిద్రించడం లేదు. కళ్ళు మూసుకొని ఆలోచిస్తోంది. అతడు లేచి తనని సమీపించడం ఓరకంట గమనించి ఒణికిపోయింది. తనకు షర్ట్ కప్పి అతడు నడుం వాల్చడంతో ఆమె పెదవులపై దరహాసం విచ్చుకుంది.

ఒక గంట గడిచాక అతడు నిద్రలోకి జారి ఉంటాడని భావించి ఆమె కళ్ళు తెరిచింది. గుండె లపైన చేయి వేసుకొని నిద్రపోతున్నాడు నిశ్చింతగా. కసరత్తు వల్ల కండలు తిరిగి స్పష్టంగా కనిపిస్తున్న శరీరం. ఊపిరితోబాటు పైకీ కిందకూ లయబద్ధంగా ఆడుతున్న ఛాతి. నిలబడి ఉండడం బోర్‌కొట్టి ఆలయంలోంచి బయటకొచ్చి నడుం వాల్చిన మన్మధుని లాగ కనిపిస్తున్నాడు!

★ ★ ★

తెల్లవారేక మళ్ళీ కొలను గట్టున సెటిల్ అయ్యారు. కడుపునిండా మంచినీళ్ళు తాగి-అదే టిఫిన్, అదే కాఫీ అని సరిపెట్టుకున్నారు.

''అన్నట్లు మీకు పెళ్ళిచూపులు కదా. ఒక రిహార్సల్ వేద్దామా?'' అంటూ నిన్నటి గుట్ట లోంచి ఒక ఆకు తీసి దానిలో కలువ రేకులు, కలువ కాయ ముక్కలు వేసి ''ఇది టిఫిన్ ప్లేటు అనుకోండి. నేనే పెళ్ళికొడుకుని అనుకోండి'' సీను వివరించి ''రెడీ, వన్ టూ త్రీ'' అన్నాడు అమర్.

టౌన్‌లో కాలక్షేపానికి సినిమా, టీవీలాంటి సాధనాలెన్నో ఉన్నాయి. ఇక్కడ అవేమీ లేవు. టీవీలో మాదిరిగా తామే ఆడి, పాడి, నటించి, అల్లరి చేయకపోతే కాలక్షేపం కాక బోర్‌కొట్టి చావాలి. అందుకని పెళ్ళిచూపుల సీన్ నటించడానికి సిద్ధపడి అంత దూరం వెళ్ళి వయ్యారంగా నడుచుకుంటూ వచ్చి ''ఇదిగో టిఫిన్, మెక్కండి'' అంది అతని చేతిలో ఆకు పెడుతూ.

''ఇదిగో అమ్మాయ్! ఇంత పొగరైతే నీకసలు పెళ్ళికాదు! ఇంచక్కా సిగ్గులమొగ్గలాగా నాజూకు నడకతో వచ్చి, అరమోడ్పు కన్నులతో తల కాస్త వంచి నన్ను చూసీచూడనట్టు చూసి అరనవ్వు రువ్వాలి. మర్యాద ఉట్టిపడుతూ టిఫిన్ యివ్వాలి'' సినీ దర్శకుడి లాగ సీన్ వివరించాడు అమర్.

ఇదంతా ఉత్సాహంగా అల్లరిగా అనిపించి ''టూర్ తింటే తిను. లేకుంటే ఫో'' అంటూ అతని ప్రక్కన కూలబడి పకపకా నవ్వేసింది అనూష.

అమర్‌కీ అల్లరిగానే వుంది. పకపకా నవ్వుతున్న ఆమెను ఎగాదిగా చూస్తూ ''కుర్చీ లోంచి ఆ పెళ్ళికొడుకుని తోసేసి ఆ స్థానంలో నేనే కూర్చోవాలనిపిస్తోంది'' అన్నాడు.

ఆమె గంభీరంగా మారి ''అలా అయితే మీరే సెలెక్ట్ అయ్యే ప్రమాదం ఉంది'' అంది.

''ప్రమాదం కాదు, ప్రమోదం!'' నవ్వాడు అమర్.

తర్వాత ఆమెను అటు తిరగమని చెప్పి, బట్టలు విప్పేసి కొలనులోకి దూకి స్నానం చేసి మళ్ళీ ఆ బట్టలే ధరించి, సంచి తీసుకొని లంచ్ వేటకు బయలుదేరాడు. ఆకులూ, అలములూ పరిశీలిస్తూ నడుస్తూ ఒక మామిడి చెట్టును సమీపించాడు. చుట్టూ రాలిన చిన్న చిన్న పళ్ళున్నాయి. ఒకటి రుచి చూశాడు. పుల్లపుల్లగా తియ్యతియ్యగా వుంది. మంచిగా వున్న పళ్ళు ఏరి సంచిలో వేసుకున్నాడు.

మరికాస్త దూరంలో తమాషాగా వున్న మొక్కను పీకాడు. దాని వేళ్ళు చిలకడదుంపల్లా ఉన్నాయి. ఒకటి కొరికాడు. చిలకడ



దుంపే. కొన్ని దుంపలు సే రించి సంచిలో వేసుకొని ఒక చెట్టు కింద కూ ని కలల్లోకి జారిపోయాడు.

చల్లగా హాయిగా వీస్తున్న గాలి అనూష ఆలోచనల్ని మోసుకొస్తోంది. ఒకే సంస్థలో పనిచేస్తున్నా ఆమె గురించి అతనికి ప్రత్యే అభిప్రాయమంటూ లేదు.

కానీ యిప్పుడు ప్రేమ రదలో మునకలేస్తున్నాడు.

టైమ్ పన్నెండు కాగా కలలు మూటకట్టి చటుక్కున లేచి చకచకా న స్తూ కొలనును సమీపించి షాక్ అయినట్టు ఉం పోయాడు.

ఎవరూ రారులే అన్న ధైర్యంతో కాబోలు కొలను గట్టుమీద నగ్నం గా కూర్చుని ఉంది అనూష- కొలను లోంచి లే వచ్చిన జల కన్యలాగా! ఆమె పాదాలు కొలను నీళ్ళ ో సయ్యాటలాడుతున్నాయి. కుడి అంకం మీద కుడి మోచేయి నిటారుగా నిలిపి, అరచేతిలో క్కిల ఆనించి- కొద్ది దూరంలో పురివిప్పి నాట్యం చేస్తున్న నెమలిని తదేకంగా చూస్తోంది. స్తనద్వ ం ముందుకు పొడుచుకు వచ్చిన కలువ మొగ్గ గ సూర్యకాంతిలో మెరుస్తున్నాయి. మహాచి గారుని కుంచె నుంచి జాలువారిన సహజ చిత్రం గ అద్భుతంగా ఉందా దృశ్యం. చెట్టు వెనక నక్కా అమర్.

అంతలో పైన ఎగురుత న్న విమాన శబ్దం.

చటుక్కున లేచి ప్రక్క ఆరబెట్టిన దుస్తులు ధరించి పరుగున గుడిలోని బ్యాగ్‌లో వున్న స్మోక్ గన్ తెచ్చి రెండుసార్లు పేల్చి ంది అనూష. దాని లోంచి వెలువడిన రంగుల గ చూసి విమానంలోని వాళ్ళు రక్షిస్తారని ఆమె ఆశ. కానీ విమానం వెళ్ళిపోయింది.

చెట్టు చాటు నుంచి ఇ వటకొచ్చిన అమర్ ''విమానం పోతే పోయిం లెండి. నిజం చెప్పాలంటే మరో రెండు రోజు యిక్కడే ఉండాలనిపిస్తోంది'' అన్నాడు.

నిజమే. అనూషకూ అ గే అనిపిస్తోంది!

దుంపలూ, మామి పళ్ళూ కొలనులో కడిగి, చితుకులు ఏరి చ్చి నిప్పు రాజేసి దుంపలు కాల్చాడు అమర్. ంచ్ బ్రహ్మాండంగా వుంది!

కాసేపు అంత్యాక్షరితో కాలక్షేపం. తర్వాత జన్మజన్మల గాథలూ, కుటుంబ విశేషాలూ చెప్పుకుంటూ షికారు. ఆహారం కోసం వెదుకులాట. తిరిగొచ్చి కొలనుగట్టున కు కువలు.

పున్నమిచంద్రుడు వేడె స్తున్నాడు. కేవలం కాలక్షేపం కోసం యుగళగీ ాలు పాడారు. స్టెప్స్ వేశారు.

ఆ తర్వాత శిథిలాలయ ం ఎదుట తువ్వాళ్ళ మీద నడుం వాల్చారు. ఆమె అతని వైపు, అతడు మె వైపు తిరిగారు. ఆమె చేతిని తన చేతిలోకి సుకుంటూ ''ఐ లవ్ యూ'' అన్నాడు మెత్తగా.

అది కాలక్షేపం మాటా? హృదయం లోంచి చ్చిన మాటా? అర్థం కాలేదామెకు.

''ఐ టూ లవ్ యూ'' అంది హృదయం ంచి.

ఉప్పొంగిన ఉత్సాహంతో చటుక్కున లేచి మెను లేవదీసి ఆమె నడుం చుట్టూ రెండు తులూ బిగించి పైకి ఎగరేసి జారిపోతున్న మెను ఒడిసి పట్టుకొని కౌగిలిలో బిగించాడు. మె గువ్వలాగా ఒదిగిపోయింది!

''ఇంటికి వెళ్ళగానే పెద్దల్ని ఒప్పించి పెళ్ళి చేసుందాం'' అన్నాడు చెవిలో కువకువగా.

తర్వాత ప్రక్క-ప్రక్కన కూర్చున్నారు. అతని డుం చుట్టూ ఆమె చెయ్యి, ఆమె నడుం చుట్టూ తని చెయ్యి. అతని భుజంపై ఆమె తల. ఆమె ంగురులు సవరిస్తూ-

''పెళ్ళయ్యాక యిక్కడే న హనీమూన్! అంతే దు, ప్రతి సంవత్సరం న పెళ్ళిరోజు ఫంక్షన్ డా యిక్కడే'' అన్నాడు రుకంగా.

కాలక్షేపం కబుర్లు కాదు, హృదయంలోంచి వస్తున్నవే- ఆమకుం తృప్తిగా. భవిష్యత్ ప్రణాళిక వివరిస్తున్నా అమర్.

నరుడి కంట పడని, నాగరికత సోకని అంద సీమ యిది. ఇక్కడ విచిత్రవటి అభిస్తే మని వస్తాడు. ఈగా, దోమా, రోగాలూ వస్తా ఫ్లాట్‌లు, హోటళ్ళు, ఆసుపత్రులూ ప్రారంభ అవుతాయి. అందం ఛిద్రం అయి కాలుష్యం పెరుగుతుంది.

నో! అలా జరగడానికి వీల్లేదు! తాము ఈ ప్రదేశం గురించి ఎవరికీ చెప్పకూడదు. ఊరికి వెళ్తూనే రాజీనామా చేసి వేరే కంపెనీలో చేరాలి. రూట్స్ సంస్థలో సంస్కృతం తెలిసినవాళ్ళు తామిద్దరే. సంస్కృత పురాణాల్లో వర్ణించిన విచిత్ర టిని గుర్తించగలిగిందీ తామిద్దరే. అలాంటి మూలిక లేనేలేదని చెప్పేస్తే ఈ అందాలసీమను రక్షించవచ్చు). అలా రాత్రంతా కబుర్లే కబుర్లు!

అందంగా తెల్లవారింది. కాలకృత్యాలు అయ్యాక- తక్కువ ఎత్తులో ఎగురుతున్న మిలటరీ గస్తీ హెలికాప్టర్ కనిపించగా స్మోక్‌గన్ పేల్చారు. ముందుకు దూసుకుపోయిన హెలికాప్టర్ కాసేపటికి వెనక్కి వచ్చి పైన గుండ్రంగా చక్కర్లు కొట్టింది.

ఇద్దరూ చేతులు ఊపుతూ అరిచారు. హెలికాప్టర్ కిందకు దిగింది.

పైలట్‌కి పరిస్థితి వివరించి గుర్తింపు కార్డు చూపించాడు అమర్.

మళ్ళీ అమర్ బిగి కౌగిలిలో అతుక్కుపోయి తాడు నిచ్చెన ద్వారా హెలికాప్టర్‌లోకి ఎక్కాలన్న అనూష కోరిక తీరనే లేదు. ఎందుకంటే హెలికాప్టరే కిందకు దిగింది.

గబగబా బ్యాగ్స్ సర్దుకొని ఇద్దరూ హెలికాప్టర్ ఎక్కేశారు.

★ ★ ★

కామాలయం వాళ్ళ హనీమూన్ ట్రిప్ కోసం ఎదురుచూస్తూనే ఉంది!

## రంభ హొయలు

**'రంభాహో...రంభాహో' అని పాడుకునే టైం వచ్చినట్టుంది. చాలాకాలం నుంచి తెలుగు తెరకి దూరమైన ఈ తార ఇపుడు మళ్లీ స్పెషల్ అట్రాక్షన్ కానుంది. మొన్నటికి మొన్న జయంలో రాశి, ఇప్పుడు సింహాద్రిలో రమ్యకృష్ణ స్పెషల్ సాంగ్స్‌లో కనిపించి తమ అందాలతో కనువిందుచేశారు. ఇప్పుడు రంభ వంతు వచ్చినట్టుంది. అజయ్‌కుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న 'నీతోవస్తా' స్పెషల్ సాంగ్‌లో రంభ ఇలా కన్పించనుంది.**

